## జాతీయ లోక్ అదాలత్‌కు సన్నద్ధులమవుదాం

### న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగసంస్థల అధికారులతో సన్నాహక సమావేశం

### అసలు కొసరు కొంత వదులుకోవాలి

### జూన్ 20 న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేద్దాం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ
జాతిహితం కోసం జూన్ 20 న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడానికి వ్యక్తులుగా, వ్యవస్థలుగా సన్నద్ధులమవుదామని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జీవిఎన్ భారత లక్ష్మీ అన్నారు.జిల్లాకోర్టు ప్రాంగణంలోని జిల్లాకోర్టు హాల్ లో మంగళవారం న్యాయవాదులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగసంస్థల అధికారులతో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడారు.మోటారు రోడ్డు ప్రమాద నష్టపరిహార దావాలలో దావాదారులు, ప్రతివాదులైన భీమా కంపెనీలు , వారి న్యాయవాదులు ఒక సఖ్యాతపూర్వక ఆలోచనకు వస్తే అది ఆచరణకు దారి తీస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆలోచన, ఆచరణల కలయికతో కేసులు రాజీపద్ధతిన పరిష్కరించుకోవడం వలన రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక తోడ్పాటును అందించిన వారం కాగలమని ఆమె తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకర్స్ లాకర్స్ లోని డబ్బులు పెరగాలంటే కొంచెం తగ్గి రుణగ్రహీతలతో సంప్రదింపులు జరిపి ఒక పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయాలని సూచించారు. బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్నవారు రుణభారం నుండి విముక్తులు కావాలని మళ్లి బ్యాంక్ రుణం తీసుకోవడానికి ఆర్థికంగా బలపడడానికి బ్యాంక్ లు సహకరిస్తాయని అన్నారు. చిట్ ఫండ్ కంపెనీలు పట్టువిడుపులతో ఉండాలని తెలిపారు. ఆర్థిక వ్యవస్థలు ఆర్థిక ఆరోగ్యకరంగా ఉండటానికి రుణ గ్రహీతల సహకారం చాలా అవసరమని అన్నారు.జాతిజనుల ప్రయోజనాలే పరమావదిగా జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు అందరి తోడ్పాటు అవసరమన్నారు. న్యాయసేవ అధికార సంస్థ భాగస్వాములంత బలంగా నిలబడి జాతీయ లోక్ అదాలత్ విజయానికి చేయూతనందించాలని జిల్లాజడ్జి భారత లక్ష్మి కోరారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నీలకంఠ రావు మాట్లాడుతూ ప్రజల కోసం నిర్వహిస్తున్న ప్రజా కార్యక్రమానికి బార్ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. సమావేశంలో బార్ ప్రధాన కార్యదర్శి నల్ల సుభాష్ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు మంచికట్ల గోవర్ధన్, ఆనంద్ రెడ్డి,అల్గొట్ రవీందర్,మాణిక్ రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్ తదితరులు పాల్గొన్నారు



## నిరంతరంగా అలసటగా అనిపిస్తుందా..

## అయితే అందుకు కారణం ఇదే..

అలసట, జుట్టు రాలడం వంటి సమస్యలను చాలామంది సాధారణంగా ఒత్తిడి, నిద్రలేమి లేదా జీవనశైలి కారణాలుగా భావిస్తుంటారు. అయితే ఈ లక్షణాలు కొన్ని సందర్భాల్లో థైరాయిడ్ గ్రంథి పనితీరులో లోపాలకు కూడా సంకేతాలుగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో జీవక్రియలు, శక్తి ఉత్పత్తి, జుట్టు పెరుగుదల, మానసిక స్థితి వంటి అనేక కీలక ప్రక్రియలను నియంత్రించడంలో థైరాయిడ్ హార్మోన్లు ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ హార్మోన్లలో అసమతుల్యత ఏర్పడితే అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. మన దేశంలో ముఖ్యంగా మహిళల్లో థైరాయిడ్ సమస్యలు అధికంగా కనిపిస్తున్నప్పటికీ, చాలా సందర్భాల్లో అవి నిర్ధారణ కాకుండానే మిగిలిపోతున్నాయి. థైరాయిడ్ వ్యాధులు నెమ్మదిగా అభివృద్ధి చెందడం వల్ల ప్రారంభ లక్షణాలను చాలామంది పట్టించుకోరు. అందువల్ల ప్రతి సంవత్సరం ఆరోగ్య పరీక్షల్లో భాగంగా థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవడం మంచిది.



# ప్రభుత్వం అందించే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఏర్గట్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్

ఏర్గట్ల, బతుకమ్మ : ప్రభుత్వం అందించే ప్రతిఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని,అలాగే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోళ్ల శివకుమార్ సూచించారు.మంగళవారం రోజున తడపాకల్,దొంచంద, గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనం గా మండలపార్టీ అధ్యక్షులు గా ఎన్నికైన శివన్నోళ్ల శివకుమార్ ను గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు శాలువాతో సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా ఎప్పుడో ఒకసారి గుర్తింపు తప్పక వస్తుందని అన్నారు. సమావేశములో కార్యకర్తల అభీష్టం మేర కార్యవర్గం పేర్లు తీసుకొని అధిష్టానానికి పంపి అప్రూవల్ తీసుకున్న తర్వాతే పేర్లు ప్రకటించి ఆర్డర్ కాపీ అందజేయటం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికలే లక్ష్యం గా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కలిసి కట్టుగా పనిచేసి పార్టీ ని ముందుకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.మండల కాంగ్రెస్ కార్యవర్గం మరియు గ్రామ కార్యవర్గం ఎంపిక గురించి గ్రామ కార్యకర్తలు అందరిసమక్షంలో చర్చించారు.ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిది అని,పార్టీ ఆదేశానుసరం పార్టీ కోసం అందరూ పనిచేయాలని, పార్టీకోసం కష్టపడ్డా ప్రతీ కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అనీ తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ మాజీ మండల అధ్యక్షులు సోమ దేవారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కౌడ పెద్ద



బూమేశ్వర్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దానం గంగా మోహన్,తడ్ పాకల్,గుమ్మిర్యాల్, గ్రామా సర్పంచ్ లు జింక స్వప్న అనిల్ కుమార్,దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరీపల్లి లింగారెడ్డి,బద్దం లింగారెడ్డి,హన్మంత్ రెడ్డి, దాసరి సాయన్న,బాలే శ్రీనివాస్,సున్నపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి లింగారెడ్డి,లోలపు రాజు,తొర్తి శేఖర్,గోలి కైలాష్, బట్టాపూర్ నందు,ఇప్ప మల్లారెడ్డి,తడుపాకల్ శ్రీనివాస్ యాదవ్, ఎస్కే.అశ్వక్,రాజాగౌడ్, జప్పుఆర్,దాసరి అశోక్, అంబటి రాజేశ్వర్,ఇప్ప రాజేందర్,మునిమాణిక్యం అజయ్,ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ గ్రామా కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళ, వితంతు, వికలాంగుల,పింఛన్ల కొరకు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

### బట్టపూర్ ఉప సర్పంచ్ దయానంద్

ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల మండలం లోని బట్టపూర్ గ్రామ ఉపసర్పంచ్ మూడ్ దయానంద్ నిజామాబాద్ కలెక్టరెట్ లో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఈలా త్రిపాఠ నీ కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఇట్టి సందర్భంలో బట్టపూర్ ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ మాట్లాడుతు మా బట్టపూర్ గ్రామానికి విద్యుత్ లైన్ మెన్ సపరేటుగా లేనందున గ్రామంలో చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మా గ్రామానికి ఒక్కరిని విద్యుత్ లైన్మేన్ ను ఏర్పాటు చేయగలరు,అలాగే గ్రామ రైతుల కోసం ప్రతి సీజన్ లో శాశ్వతంగా ప్రతి పంట ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్గట్ల సొసైటీ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటుతో పాటు గ్రామం



లో జరగవల్సిన అభివృద్ధి పనులకు నిధుల మంజూరు చేయాలని మరియు మా బట్ట పూర్ గ్రామంతో పాటు ఏర్గట్ల మండలం లోని ఎనిమిది గ్రామాలలో ఒంటరి మహిళలకు,వితంతువులకు, వృద్దులకు,వికలాంగులతో పాటు బీడీ కార్మికులకు, గౌడగీత కార్మికులకు నూతనంగా పెన్షన్ మంజూరి చేయగలరని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.దీనితో పాటు మండలం లోని అన్ని గ్రామాల నుండి నూతన రేషన్ కార్డుల జారీ కోసం, రేషన్ కార్డులో కొత్త పేర్లు నమోదు కోసం, రేషన్ కార్డులో మార్పులు చేర్పులు కోసం దరఖాస్తులు చేసుకోని ఎదురు చూస్తున్న వారికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలనీ,అర్హులైన వృద్దులకు వితంతువులకు, ఒంటరి మహిళలకు,పేదలకు అంత్యోదయ పథకం క్రింద లభించే 35 కిలోల రేషన్ బియ్యం కార్డులను కూడ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు.

# ఏర్గట్ల మహిళా సమాఖ్యకు ఆర్టీసీ బస్సు కేటాయింపు హర్షణీయం

### ఏర్గట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్

ఏర్గట్ల, బతుకమ్మ : సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభు త్వం ద్వారానే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఏర్గట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివన్నోళ్ల శివకుమార్ పేర్కొన్నారు. ఏర్గట్ల మండల మహిళా సమాఖ్యకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆర్టీసీ బస్సు మంగళవారం మండలం లోని తడపాకల్ గ్రామానికి రావ డం జరిగింది. మంగళవారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో 553 మండల మహిళా సమాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 553 ఆర్టీసీ బస్సుల పంపిణీ కార్యక్రమం ఉండటం తో ఏర్గట్ల మండలానికి కేటాయించిన బస్సు లో తడపాకల్ గ్రామం నుంచి బయలుదేరి, బట్టా పూర్, గుమిర్యాల, ఏర్గట్ల గ్రామాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి మంగళవారం ఉద యం బయలుదేరడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్, తడపాకల్ గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్,తొర్తి కౌడ పెద్ద భువనేశ్వర్, గుమ్మిర్యాల సర్పంచ్ దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు కొబ్బరికాయలు కొట్టి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా శివకు మార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోందని ఇందులో భాగంగానే చిన్న మండ లమైన ఏర్గట్లకు కూడ ఏకంగా 36 లక్షల రూపాయల నిధులతో ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు కేటాయించడం జరిగిందని, పేర్కొన్నారు. ఈ కార్య క్రమం లో పార్టీ మాజీ మండల అధ్యక్షులు సోమ దేవారెడ్డి, ఐకేపీ ఏపీఎం గంగారెడ్డి, మండల సర్పం చుల ఫోరం అధ్యక్షులు కౌడ పెద్ద బూమేశ్వర్ , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దానం గంగా మోహన్,నాయకులు,తడ్ పాకల్,గుమ్మిర్యాల్, గ్రామా సర్పంచ్ లు జింక స్వప్న అనిల్, దేశబోయిన జమున సంజీవ్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమ్మర్ పల్లి




మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి,బద్దం లింగారెడ్డి, ఉప సర్పంచ్ ఆశిరెడ్డి హన్మంత్ రెడ్డి,దా సరి సాయన్న, బాలే శ్రీనివాస్, సున్నపు శ్రీనివాస్, పెద్దిరెడ్డి లింగా రెడ్డి, లోలపు రాజు, తొర్తి శేఖర్ , గోలి కైలాష్, బట్టాపూర్ నందు, ఇప్ప మల్లారెడ్డి, ఎస్కే.అశ్వక్ , రాజాగౌడ్, జప్పుఆర్ , దాసరి అశోక్, శ్రీనివాస్ యాదవ్, అంబటి రాజేశ్వర్, ఇప్ప రాజేందర్, మునిమాణిక్యం అజయ్, ఎస్కే సలీం, ఐకేపీ సీసీ, ఐకేపీ లీడర్లు, సభ్యులు, గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

సోమవారం విధులు నిర్వహించిన రఘు ఉదయం వేళ విధి నిర్వహణ కోసం వేళ్లేందుకు సిద్ధమవుతుండగాఈ ఘటన జరుగడంతో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. రఘు కు భార్య, ఇద్దరుకూతుళ్లు ఉన్నారు. బాన్సువాడ లోని నివాసంలో రఘు మృత దేహానికి సిఐ తో పాటు ఎస్ఐపోలీస్ సిబ్బంది నివాళు అర్పించారు. ఉమ్మడి జిల్లాలో రెండు రోజుల వ్యవధిలోఇద్దరు పోలీసులు గుండెపోటుతో చనిపోయారు.